# ECE FINAL YEAR STUDENTS ARE VISITED TO "SHAR" ON 14.12.22 FOR INDUSTRIAL VIST, SRIHARIKOTA (NEWS PAPER CUTTINGS)

## షార్ సెంటర్‌లో ఆర్ఎస్ఆర్ విద్యార్థుల పరిశోధన



**బిట్రగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు ఈ నెల 14వ తేదిన తిరుపతి జిల్లాలోని షార్ సెంటర్‌కు వెళ్లి క్షేత్ర స్థాయిలో శాటిలైట్ ప్రయోగాల గురించి పరిశోధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎస్.కృష్ణచైతన్య, జి.శ్రీనివాస్, మాల్యాద్రిరెడ్డి, శ్రీలక్ష్మి, మధు తదితరులు షార్ సెంటర్‌లో గల సీనియర్ టెక్నీషియన్స్ కె.వి.రాధాకృష్ణ, రమాదేవి, సుమలత సహకారంతో వివిధ ఉపగ్రహాలు ప్రయోగించే వీడియో చిత్రాలను తిలకించి తెలుసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.రాజారెడ్డి, ఇసిఇ హెచ్‌వోడి ప్రొఫెసర్ సునీల్‌రెడ్డి, పరిపాలనాధికారి ఆర్.వి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో విద్యార్థుల పరిశోధన

**ప్రజాశక్తి-బిట్రగుంట**: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఇసిఇ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థిని ,విద్యా ర్థులు గురువారం షార్‌కు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎస్. కష్ణ చైతన్య, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ ఐ. మాల్యాద్రిరెడ్డి, శ్రీమతి శ్రీలక్ష్మి, శ్రీ బి. మధు తదితరుల అధ్యాపకుల ఆధ్వర్యంలో షార్ విజ్ఞాన కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించార న్నారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి, ఈసిఈ హెచ్ఓడి ప్రొఫెసర్ వి. సునీల్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రొఫెసర్ ఆర్‌వి రమణారెడ్డి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

## క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఆర్ విద్యార్థుల పరిశోధన



**విశాలాంధ్ర- బిట్రగుంట:** బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇసిఇ) చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు 14వ తేదీ బుధవారం నాడు ప్రస్తుత తిరుపతి జిల్లాలో గల సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ కు విజ్ఞాన యాత్ర గా వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎన్. కృష్ణ చైతన్య, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ ఐ. మాల్యాద్రిరెడ్డి, శ్రీలక్ష్మి, బి. మధు అధ్యాపకుల ఆధ్వర్యంలో షార్ విజ్ఞాన కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ అధ్యాపకులు మాట్లాడుతూ షార్ లో గల సీనియర్ టెక్నీషియన్స్ కెవి రాధాకృష్ణన్, ఎం. రమాదేవి, ఏ. సుమలత సహాయ సహకారాలతో అక్కడ గల ఫస్ట్ లాంచ్ పాడ్, సెకండ్ లాంచ్ పాడ్, మెయిన్ కంట్రోల్ సెంటర్ తదితర టెక్నికల్ సెంటర్లను వీడియోల సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు వివిధ వాహనాలను (సాటిలైట్స్) ఎలా ప్రయోగిస్తారు. అంటే పిఎస్ఎల్వి జిఎస్ఎల్వి గగన్విహార్ లాంటి వాహనాలను ఏ లాంచ్ పాడ్ సెంటర్స్ నుంచి ఎలా ప్రయోగిస్తారు? విద్యార్థిని విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వివరించినట్లు వాళ్లు తెలిపారు. ఇంకా టెక్నీషియన్స్ చెప్తూ పిఎస్ఎల్వి వాహనాలకు సంబంధించి గాని జిఎస్ఎల్వీ వాహన సంబంధించి గాని, ఏఎస్ఎల్వి వాహనాల సంబంధించి గాని, గగన్ విహార్ వాహనాలకు సంబంధించి గాని ఎలా తయారు చేస్తారు? ఎంత టైం పడుతుంది? ఎలా లాంచ్ పాడ్ దగ్గరకు తీసుకొస్తారు? వంటి విషయాలను క్షుణ్ణంగా తెలిపారని విద్యార్థులు కూడా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. రాజారెడ్డి, ఈసిఈ హెచ్ఓడి ప్రొఫెసర్ వి. సునీల్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రొఫెసర్ ఆర్వి రమణారెడ్డి, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

<u>**ECE Final year Students are visited to SHAR on 14.12.22 for Industrial Visit**</u>

Department of Electronics and Communication has visited SHAR on 14.12.2022 with 85 students and 6 faculty members. They reached SHAR by 10:00AM and after the checking at GATE-1, went to library, where the complete history was showcased in the form of AV. Almost 30 min spent at library. Then, visited MCC (Machine Control Centre), Launch Pad-1, Launch Pad-2, ISTRAC center and old testing center. Students were able to feel the launch mechanism at MCC. From Mission Control Centre how complete path of the vehicle is tracked and controlled was observed. Students are able to understand the importance of MCC functionalities. MCC is located 6KM away from the launch pad. MCC and Launch pads are connected with fiber optic cables. Old launch pad is Launch pad-1, used for launching PSLV and latest launch pad is Launch pad-2, used for launching of GSLV. After that students reached to ISTRAC and old testing center. Finally visited Museum at SHAR and returned.






SPACE MUSEUM


SPACE MUSEUM


10:59:46